17వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం మే 14 2026 పేజీలు 8

# మంత్రి అడ్లూరికి తప్పిన ప్రమాదం

**-కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి లిఫ్ట్ వైర్ తెగిపోవడంతో జరిగిన ప్రమాదం**
**-ఆసుపత్రుల నిర్వహణపై మంత్రి ఆగ్రహం**



కరీంనగర్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రమాదం తప్పింది. ప్రమాదంలో మంత్రితో పాటు గన్ మెన్లు ఆసుపత్రి లిఫ్టులో వెళుతుండగా ప్రమాదం జరిగింది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో మక్కల కొనుగోలు కేంద్రం వద్ద లారీ అదుపుతప్పి మంగళవారం పలువురు రైతులు గాయపడ్డారు. గాయపడ్డ రైతులుకరీంనగర్ లోని వన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నియోజకవర్గానికి చెందిన రైతులను పరామర్శించడానికి మంత్రి బుధవారం రాత్రి ఆసుపత్రికి చేరుకున్నారు. బాధితులను పరామర్శించ డానికి మంత్రితో పాటు వ్యక్తిగత సిబ్బంది కలిసి లిఫ్టులో మూడో అంతస్తుకు వెళుతుండగా లిఫ్ట్ వైరు తెగిపోవడంతో ఒక్కసారిగా లిఫ్ట్ కిందికి పడిపోయింది. అదృష్టవశాత్తు మంత్రితో పాటు వ్యక్తిగత సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు.ప్రమాదం -2లో

# విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 13 :** విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 199 రోజుల కార్యక్రమాల్లో విద్య వారోత్సవాలను పురస్కరించుకొని ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్లు, కౌన్సిలర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, డ్రాప్అవుట్ల నివారణ, పరిశు భ్రత, తాగునీరు, మరుగుదొడ్ల వంటి సదుపాయాల కల్పనపై సర్పంచ్లు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కోరారు. గ్రామాల్లో విద్యాపై అవగాహన పెంచడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయవచ్చన్నారు. ప్రతి



గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలవాలంటే ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుంటేనే రాష్ట్ర భవిష్యత్తు బలోపేతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పర్యటన ముగిసిన మరుసటి రోజే బండి సంజయ్ కుమారుడి కేసుపై ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించిందని తెలిపారు. సిట్ అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని బీఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానించడం దౌర్భాగ్యకరమని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కూడా బండి భగీరథపై మీడియాలో పలు కథనాలు వచ్చాయని, అప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. చట్టానికి ఎవరు అతీతులు కాదని, పోలీసులు చట్టపరంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి



**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్లు, ఆర్డీవో లు, జిల్లా స్థాయి అధికారులు, డీఎస్పీలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎస్ఐహెచ్లు, ఏపీఎంలు, ప్యాక్స్ సీఈఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం 24 గంటల్లో మిల్లులల్లో అన్లోడ్ అయ్యే విధంగా కొనుగోలు కేంద్రాల్లో కేటాయించబడిన అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యం వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా సమన్వయం చేయాలన్నారు. ట్రాన్స్పోర్ట్ సమస్యలు లేకుండా అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచాలని, అవసరమైతే స్థానిక ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో స్థానిక హమాలీలను వినియోగించి వేగంగా లోడింగ్, అన్లోడింగ్ పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. ప్రతి -2లో

# పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా

**ఎల్వోసీలు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్పల్లి, మే 13:** పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజ య్ అన్నారు. బుధవారం మెట్పల్లి పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసు కున్న పలువురు లబ్ధిదారులకు ఆయన ఎల్వోసీ పత్రాలను అందజేశారు. మొత్తం నలుగురు లబ్ధిదారులకు రూ. 3.5 లక్షల విలువైన ఎల్వోసీలను ఆయన అందజే శారు. కోరుట్ల నియోజకవర్గంలోని అయి లాపూర్, వెల్లుల్ల ముత్యం పేట, మోగిలి పేట నాలుగు గ్రామాలకు చెందిన వెల్మ విజయ రూ. 75,000, జాప అశోక్ రూ. 1,00,000, సుద్దాల రాజుకు రూ. 75,000, ముక్కెర రాకేష్ రూ. 1,00,000, చెక్కులను అందజేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ పేదవారు వైద్యానికి దూరం కాకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆపద సమ యంలో ముఖ్యమంత్రి -2లో

## ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్యను పెంచాలి

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**కోనరావుపేట మండలం మర్తనపేట, నాగారంలో కొనుగోలు కేంద్రంలో తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 13 :** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్యను పెంచాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కోనరావుపేట మండలం మర్తనపేట, నాగారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధాన్యం రాశులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల -2లో

## మంత్రి అడ్లూరికి తప్పిన ప్రమాదం

అనంతరం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రి పనితీరుపై తీరుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. కరీంనగర్ లోని పలు ప్రైవేట్ ఆస్పత్రికి మెడికల్ కు సంబంధం లేని వ్యక్తులు నిర్వహిస్తూ ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నారని మంత్రి ఆరోపించారు. కనీస వైద్య సదుపాయాలు లేకున్నా అర్హత లేని వైద్యులతో ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారని మంత్రి అన్నారు. కరీంనగర్ లో మెడికల్ మాఫియా రాజ్యం ఎలుతుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. ప్రమాదం నుండి ఎలాంటి గాయాలు లేకుండా మంత్రి బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

### ధాన్యానికి అనుగుణంగా

## లారీల సంఖ్యను పెంచాలి

**మొదటి పేజీ తరువాయి...** సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు.లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వెంటనే వాహనాల సంఖ్య పెంచాలని, ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, వాతావరణ శాఖ హెచ్చరికలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.తనిఖీలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా

సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలను అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. సకాలంలో ఎల్వోసీలు అందజేసి తమ ప్రాణాలను కాపాడేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కి లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం త్వరితగతిన దింపుకోవాలి

**-ఎలాంటి కొర్రీలు పెట్టొద్దు**

**-మరింతమంది హమాలీలు, మరిన్ని వాహనాలు**

**- రైస్ మిల్లులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**చురకలు విలేఖరి తిమ్మాపూర్ మే 13:** సేకరించిన ధాన్యం రైస్ మిల్లులలో త్వరితగతిన దింపుకోవాలని, తద్వారా కొనుగోళ్ల వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం రేణిగుంట పరిధిలోగల శ్రీ సాయి శ్రీనివాస, ఆర్.కే రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు రవాణా అయిన ధాన్యం అన్ లోడింగ్ విధానాన్ని పరిశీలించారు. సంబంధిత మిల్లులకు కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు ఈ మిల్లులకు చేరిన ధాన్యం తదితర వివరాలను పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మిల్లర్ తో మాట్లాడుతూ దిగుమతి ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. మిల్లుల్లో ధాన్యం త్వరితగతిన దింపుకోవడం ద్వారా మొత్తం కొనుగోలు వేగం పెరుగుతుందని తెలిపారు. మిల్లర్లు, రవాణాదారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మరింతమంది హమాలీలను, వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అన్ లోడింగ్ విషయంలో బిల్లు యజమానులు కొర్రీలు విధించరాదని హెచ్చరించారు. సమస్యలను అధికారులకు తెలియజేయాలని, వెనువెంటనే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ మహేశ్వర్, పౌర సరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మొక్కజొన్న కొనుగోళ్ల వేగం పెంచాలి

వి.సైదాపూర్ : మొక్కజొన్న కొనుగోళ్లలోనూ వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, దుద్దెనపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సెంటర్ ఇన్చార్జిలతో మాట్లాడి ఇప్పటివరకు కేంద్రాలకు వచ్చిన దాన్యం, తూకం వేసిన, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగారు. టార్పాలిన్లు, రవాణా వాహనాలు, హమాలీల గురించి ప్రశ్నించారు. రైతులకు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సెంటర్ ఇన్చార్జీలు ఉన్నత అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. హమాలి రవాణా సమస్యలను అధికమించాలని సూచించారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి....**కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలు ఎక్కువ కాలం ఉండకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు, రవాణా, గన్నీ బ్యాగుల సరఫరా, హమాలీల లభ్యత తదితర అంశాలపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో కూడా అవసర మైతే కొనుగోలు ప్రక్రియ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, వెలుతురు, షెడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద క్రమశిక్షణ పాటించేలా పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ట్రాన్స్పోర్ట్, పోలీసు, రెవెన్యూ, మార్కెటింగ్ శాఖల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల పరిస్థితిని ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూపుల ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. వచ్చే రెండు నుంచి మూడు వారాలు పూర్తిస్థాయిలో వరి ధాన్యం కొనుగోళ్లపైనే దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేటాయించిన మిల్లులలో అధికారులు అక్కడే ఉండి వచ్చిన ధాన్యం అన్లోడింగ్ వెంటనే చేయాలని అన్నారు. హమాలీల కొరత ఉంటే సెంటర్లలో ఉదయం 11 గంటల వరకు తర్వాత సాయంత్రం 5 గంటల తర్వాత ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ మధ్య సమయంలో హమాలీలను మిల్లుల వద్దా ధాన్యం అన్లోడింగ్ చేసుటకు వినియోగించుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద ట్రాక్టర్లకు, లారీలకు వేరు వేరు వరుసలు చేయించాలని తద్వారా టాక్టర్ల ద్వారా తొందరగా అన్లోడింగ్ చేయవచ్చన్నారు. జిల్లాలో అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా మూడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి (కొడిమ్యాల,ఇబ్రహీంపట్నం, ధర్మపురి) రహదారుల వెంట వచ్చే ఖాళీ వాహనాలను ధాన్యం కొనుగోలు కోసం తరలించాలని అన్నారు. ట్రాన్స్పోర్టర్ల ఫోన్ నెంబర్లు ప్రతి అధికారి మరియు మండల అధికారుల వద్ద ఉండాలని అన్నారు. 24 గంటలు కేటాయించబడిన అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని తెలిపారు. అవసరమైన చోట పోలీసు సిబ్బందిని నియమించి ట్రాఫిక్, రవాణా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మిల్లుకు ఒక ఈ, కొన్ని మిల్లులకు కలిపి ఒక ఎస్ఐని కేటాయింస్తున్నామన్నారు. మిల్లర్లతో మాట్లాడి తొందరగా 24 గంటల్లోపు అన్లోడింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవలని అన్నారు. డివిజన్, మండలాల స్థాయిలో ట్రాన్స్పోర్టర్లతో మాట్లాడి అధికారులంతా సమన్వయంతో పని చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రహదారులపై ఖాళీ లారీలు కనిపిస్తే ధాన్యం తరలింపుకు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎ స్పీ చేతన్ నితిన్, జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజాగౌడ్, ఆర్డీవోలు, డిఎస్పీలు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏవో, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ధర్మదీక్ష ఓ రాజకీయ నాటకం

**-విద్యాసంస్థల ఏర్పాటుకు తనవంతుగా కృషి చేస్తా**

**-అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** బిజెపి ధర్మదీక్ష ఓ రాజకీయ నాటకమని, విద్యాసంస్థల ఏర్పాటుకు తనవంతుగా కృషి చేస్తానని, బిజెపి నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మోతె పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కలిసి కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేశానని, తెలంగాణ రాష్ట్రంలో 65 ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ లు మంజూరు కాగా రెండవ విడత 8లో జగిత్యాలకు ఒకటి మంజూరైందన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు అవసరమైన నవోదయ స్కూల్ను జగిత్యాలకు కాకుండా కోరుట్లకు ఎంపీ మంజూరు చేశారని, చల్గల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని తనకు బలమైన కోరిక ఉందని, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని 21 నవంబర్ 25 లో కలిసి వినతి పత్రాన్ని ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఆ వినతి పత్రంపై ఎండర్స్ కూడా చేశారని, చల్ గల్ ప్రాంతంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థలం కూడా పరిశీలించడం జరిగిందన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనేక సార్లు సభల్లో చల్గల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం పై హామీ కూడా ఇచ్చారన్నారు. ఎంపీ అరవింద్ తో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి, జువెల్ ఓరం, దుర్గా దాస్ లను కలిసి జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కోరినట్లు తెలిపారు. ఆర్టికల్ 275 ట్రైబల్ వెల్ఫేర్ నిధులపై కమిషనర్ కేంద్రానికి లేఖ రాయగా కేంద్ర మంత్రుల నుండి ఇప్పటివరకు ఒక్క సమాధానం కూడా రాలేదన్నారు. జగిత్యాల ధర్మదీక్ష అని పెట్టి జగిత్యాల ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తున్నారని, కేంద్రీయ విద్యాలయంతో జగిత్యాల పేద, మధ్యతరగతి ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు సీట్లు కేటాయిస్తారని, తర్వాత ఇతరుల పిల్లలకు సీట్లు కేటాయిస్తారన్నారు. అవసరమైన నవోదయ పాఠశాల మాత్రం కోరుట్లలో ఏర్పాటు చేశారని, తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ జగిత్యాలలో ఏర్పాటుతో జగిత్యాల జిల్లా ప్రజల పిల్లలకు లాభం జరుగుతుందన్నారు. కేంద్రీయ విద్యాలయం పేరుపై ధర్మదీక్ష నాటకమన్నారు. ఎంపీ అరవింద్ తో కలిసి ఎన్హెచ్ 61 రహదారులు బ్రిడ్జిలు, బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి, అనంతారం ధర్మపురి బ్రిడ్జి నిధులు అంశాలపై మరియు బోర్నపల్లి, జగన్నాథ్ బ్రిడ్జిపై కేంద్ర మంత్రులను కలిసిన ఇప్పటివరకు వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదని గుర్తు చేశారు. జగిత్యాల ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో కొన్నిసార్లు అనివార్య కారణాలవల్ల స్థలం కేటాయింపులో ఆలస్యం అవుతుందని, దానికి ధర్నాలు చేయడం తగదని కోరారు. విద్య పట్ల పరితపించే ఎంపీ తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని 21 వేల కోట్లు విద్యాభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారని, ఆ నిధుల గురించి కేంద్ర మంత్రులతో మాట్లాడాలని చల్గ ల్ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ఇరిగేషన్ మంత్రి తో కూడా చొరవ తీసుకొని మాట్లాడాలని అందులో తప్పేముందని ప్రశ్నించారు. జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇరిగేషన్ శాఖ మంత్రి తో మాట్లాడారని, స్థలం కేటాయిస్తారని ఆశాభావం ఉందని వ్యక్తం చేశారు. తన జీవితం జగిత్యాల ప్రజలకు తెరిచిన పుస్తకమని, ధర్మదీక్ష అనేది ఒక రాజకీయ డ్రామా అని, ఇప్పటికీ చల్గల్లో విద్యాసంస్థల ఏర్పాటుకు కట్టు బడి ఉన్నానన్నారు. చలల్లో ఇరిగేషన్ శాఖ మంత్రి స్థలం కేటాయించని పక్షంలో జగిత్యాలకు దగ్గరలో హనుమాజీ పేట్, అంతర్గాం, టి ఆర్ నగర్ లో స్థల పరిశీలన చేశామని స్థలం సిద్ధంగా ఉందని, జగిత్యాల నియోజకవర్గంలో విద్యా సంస్థల ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తున్నానన్నారు. తనపై బురదల్లే ప్రయత్నాలు, అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసి ఛైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, నాయకులు అడువల లక్ష్మణ్, పెండెం రాములు, బాల ముకుందం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్, సర్పంచ్ సొల్లు సురేందర్, శాంతపూ రావు, మహేశ్వర్ రావు, దుమాల రాజ్ కుమార్, దయాల శంకర్, కుసరి అనిల్, శేఖర్ గౌడ్, పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్, కూతురు శేఖర్, మ్యానపురి మహేష్, శ్రీరామ్ భిక్షపతి, దమ్మ సురేందర్ రెడ్డి, అంకం సతీష్, అబ్బారి మల్లేశం గౌడ్, నలువల సురేష్, దాసరి సతీష్, పులిశెట్టి శ్రీనివాస్, గడ్డం గంగా రెడ్డి, నరేష్, శ్రీనివాస్, ఈశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు పరీక్ష రాసిన మాజీ మావోయిస్టు నేత దేవ్ జీ

**-విప్లవం నుంచి విద్య వైపు... ఒక జీవిత యాత్ర**



**(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)**

సాధారణంగా పరీక్షా హాల్లో కనిపించేవారు యువ విద్యార్థులే. భవిష్యత్తు కోసం కలలు కనే కుర్రాళ్లు, ఉద్యోగాల కోసం పోటీ పడే యువత. కానీ జగిత్యాల జిల్లా కోరుట్లలో బుధ వారం జరిగిన ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రంలో కని పించిన ఒక వ్యక్తి మాత్రం అందరి దృష్టిని ఆకర్షించాడు.ఒకప్పుడు అడవుల్లో తుపాకీతో తిరిగినమాజీ మావోయిస్టు అగ్రనేత... నేడు పెన్నుతో పరీక్ష రాయడానికి పరీక్షాహాల్లోకి అడుగు పెట్టారు.జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన కామ్రేడ్ తిప్పిరి తిరుపతి అలియాస్ "దేవ్ జీ" సుమారు 42 ఏళ్ల తర్వాత మళ్లీ విద్యార్థిగా మారి పరీక్ష రాయడం విశేషంగా మారింది. 1982 లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న సమయంలో తెలుగు పరీక్ష తప్పిపోయింది.ఆ ఒక్క పరీక్ష రాయక పోవడంతో ఇంటర్ విద్య అసంపూర్తి గానే మిగిలిపోయింది.అదే సమయంలో సమాజంలో ఉన్న అసమానతలు, పేదల సమస్యలు, అన్యాయాలు ఆయన మనసును కదిలించాయి. విద్యార్థి జీవితాన్నే వదిలి విప్లవ బాట పట్టారు.అడవులు ఆయనకు ఆశ్రయమయ్యాయి. తుపాకీ ఆయనకు ఆయుధమైంది. సిద్ధాంతం ఆయనకు జీవితం అయింది. దశాబ్దాల పాటు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న తిరుపతి... "దేవ్ జీ"గా మావోయిస్టు ఉద్యమంలో కీలక నాయకుడిగా ఎదిగారు. అయితే కాలం మారింది. పరిస్థితులు మారాయి. పోరాటాల పద్ధతులు మారాయి. చివరకు దేవ్ జీ సాధారణ జీవనంలోకి వచ్చారు. కానీ జీవితంలో ఒక అసంపూర్తి మాత్రం ఎప్పటికీ ఆయనను వెంటాడింది. 1982లో రాయకపోయిన తెలుగు పరీక్ష.ఆ అసంపూర్తిని పూర్తి చేయాలనే సంకల్పంతో ఆయన ఇంటర్ బోర్డును సంప్రదించారు. ప్రత్యేక అనుమతి పొందారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షకు హాజరయ్యారు.దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత పరీక్షా హాల్లోకి అడుగుపెట్టిన దేవ్ జీని చూసి అక్కడి విద్యార్థులు, అధికారులు ఆశ్చర్యపోయారు. కొందరు ఆసక్తిగా గమనించారు. మరికొందరు ఆయనతో మాట్లాడేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా దేవ్ జీ మాట్లాడుతూ, "ఇంటర్ పూర్తి చేసిన తర్వాత న్యాయ విద్య అభ్యసించాలని ఉంది. పేదలకు న్యాయ సహాయం అందించాలనేది నా కోరిక" అని తెలిపారు.దేవ్ జీ కథను కేవలం ఒక మాజీ మావోయిస్టు పరీక్ష రాశాడనే సంఘటనగా చూడటం సరైంది కాదు. ఇది ఒక తరం చరిత్ర. ఒక భావజాల ప్రయాణం. ఒక మనిషి అంతర్మథనం. 1980ల కాలంలో గ్రామీణ తెలంగాణలో పేదరికం, భూస్వామ్య దౌర్జన్యాలు, సామాజిక అసమానతలు తీవ్రంగా ఉండేవి. అప్పుడు అనేక మంది యువకులు విద్యను, కుటుంబాలను వదిలి విప్లవ ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారు. వారికి తుపాకీ మార్గమే మార్పుకు సాధనంగా కనిపించింది.దేవ్ జీ కూడా అలాంటి తరానికి ప్రతినిధి. కానీ నేటి ఆయన నిర్ణయం ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది. సమాజాన్ని మార్చాలంటే కేవలం తుపాకీ కాదు... విద్య కూడా ఒక శక్తి అని ఆయన జీవితం చెబుతోంది.నలభై రెండేళ్ల తర్వాత కూడా ఒక పరీక్ష పూర్తి చేయాలని పట్టుదలతో పరీక్షా హాల్లో కూర్చోవడం చిన్న విషయం కాదు. యువతలో చాలామంది చిన్న అపజయాలతోనే చదువును వదిలేస్తున్న ఈ రోజుల్లో, దేవ్ జీ చూపించిన సంకల్పం ప్రత్యేకంగా నిలుస్తోంది.ఇక్కడ మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది. తెలుగు పరీక్ష. అవును... ఆయన జీవితంలో అసంపూర్తిగా మిగిలింది తెలుగు పరీక్షే. ఇది కేవలం ఒక సబ్జెక్టు కాదు. మన భాష... మన సంస్కృతి... మన ఆత్మతో ముడిపడిన అంశం.ఒకప్పుడు విప్లవ నినాదాలు ఇచ్చిన వ్యక్తి... ఇప్పుడు తెలుగు ప్రశ్నాపత్రానికి సమాధానాలు రాయడం కాలం తీసుకొచ్చిన గొప్ప వ్యంగ్యంలా కనిపించినా, అదే సమయంలో అది ఒక లోతైన జీవన సత్యాన్ని కూడా గుర్తు చేస్తోంది. చివరికి మనిషిని నిలబెట్టేది జ్ఞానం, విద్య, భాష మాత్రమే.దేవ్ జీ కథ ఇప్పుడు కేవలం కోరుట్ల చర్చ కాదు. అది ఒక తరం ఆవేదన... ఒక వ్యక్తి ఆత్మపరిశీలన... సమాజానికి ఒక నిశ్శబ్ద సందేశం.

# పంటల మార్పిడి వల్ల రైతులకు లాభాలు

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 13 :** రైతులు పండించే పంటలలో మార్పు వల్ల అనేక లాభాలు ఉన్నాయని దశల వారీగా పండించే పంటల వల్ల నీటిని కూడా ఆదా చేయచ్చని వ్యవసాయ పరిశోధకులు డా మధుబిందు అన్నారు.బుధవారం మండలంలోని బండలింగాపూర్ గ్రామ రైతువేదికలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన జిల్లా శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయా అధికారులచే అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.మధుబిందు రైతులతో మాట్లాడుతూ వరి పంటలో నీటి తడులు ఏఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయచ్చానే పంట మార్పిడి వలన రైతులకు అనేక లాభాలు కలుగుతాయని పండించే పంటలో యూరియా,ఎరువుల వాడకం ,విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద రైతులకు అవగాహన కల్పించారు.తగిన మొత్తాదులో యూరియా వాడాలని లేని యెడల



పురుగులు,తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దీపిక,గ్రామ సర్పంచ్ కనగందుల లక్ష్మి,ఉపసర్పంచ్ ఆకుల రాకేష్, ఏఈఓలు మనోజ్ఞ, భూమేశ్వర్, నరేష్,రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు నిర్వహణ

**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 13** : కోరుట్ల నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు బుధవారం కోరుట్ల పట్టణంలోని సీఎంఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాలకు చెందిన సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని



డ్రాప్అవుట్లను తగ్గించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో చదువుతో పాటు విలువలు క్రమశిక్షణ పెంపొందే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.కార్యక్రమంలో కోరుట్ల మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు రామకృష్ణ, సురేష్, శ్రీకాంత్, గణేష్, శంకర్ నాయక్, అంజుమా, నీరజ పాల్గొన్నారు. అలాగే మండల విద్యాధికారులు కనకతార, దామోదర్ రెడ్డి,మధు,లోకిని శ్రీనివాస్, లక్ష్మీనర్సయ్య, మధుసూదన్ రెడ్డి, ఏపీపీసీ చైర్మన్లు అంజమ్మ,పద్మ, రాధిక, శ్యామల, లావణ్య, లత, సరోజతో పాటు సర్పంచులు,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల మే 13 :** జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మూడవ రోజు కార్యక్రమంలో బాగంగా కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. కళాశాల టాపర్ గా నిలిచిన లైఫ్ సైన్సెస్ విద్యార్థి శివరాత్రి మానస, బిఏ లో ఫలక్, అస్నా తక్రీం, ఫిజికల్ సైన్సెస్ లో అస్మిత, బీ.కాం.లో భూమిక, ఓవరాల్ బెస్ట్ పెర్ఫార్మర్ గా నిలచిన కళ్లెడ మేఘన ను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టి. ప్రమోద్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి.చంద్రయ్య అకాడమిక్ కో-ఆర్డినేటర్ కె.రామచంద్రం, డి సుజాత, జి.నీరజ, ఎస్.మల్లికార్జున్, యాస్మిన్, ఇర్ఫానా, ఎ.నవీన్, పి.వీణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,జగిత్యాల మే 13 :** జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన పోతుగంటి లక్ష్మీ శ్రీనివాస్ ల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సర్పంచ్ నక్క హరీశ్, ఉప సర్పంచ్ ముద్దం మల్లేశం, నాయకులు నాగిరెడ్డి గంగారెడ్డి, ఆరే రవి,లక్కడి రంజిత్,పొగళ్ల మధు,రేవంత్ రెడ్డి, నక్క సుమన్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

**-మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 13 :** కోరుట్ల పట్టణంలోని 22వ వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక కౌన్సిలర్ టేకుల శిరీష నరేష్ ఈ సమస్యను మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్, స్థానిక వార్డు కౌన్సిలర్ టేకుల శిరీష నరేష్లతో కలిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్, స్థానిక వార్డు కౌన్సిలర్ టేకుల శిరీష నరేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ అభ్యర్థులకు జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 13 :** కోరుట్ల పట్టణంలో జమాతే ఇస్లామి హింద్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో పాలీసెట్ పరీక్ష రాసే అభ్యర్థుల కోసం ఎండ తీవ్రత దృష్ట్యా చల్లని మంచినీరు అరటిపండ్లను పంపిణీ చేశారు.బుధవారం ఎస్ఎఫ్ఎస్ స్కూల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పరీక్ష కేంద్రాల వద్ద పాలీసెట్ అభ్యర్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా మంచినీరు, అరటిపండ్లు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భూమిపై ఉన్నవారిపై మనం కనికరం చూపితే పైవాడు మనపై కరుణిస్తాడు అని ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు చెప్పిన సందేశాన్ని గుర్తుచేశారు. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ పట్టణ శాఖ అధ్యక్షులు ఇలియాజ్ అహ్మద్ ఖాన్, జిల్లా అధ్యక్షులు ఎండి నైముద్దీన్, ఎంఫీజే అధ్యక్షులు ఎండి నసీర్, ఎస్ఐఓ అధ్యక్షులు అద్నాన్, ఐట సెక్రటరీ ఎండి ఫసియొద్దీన్, షకీల్, ఎస్ఐఓ సభ్యులు అతాఉర్ రహ్మాన్ ఖాన్, ఒసామా, ఆరిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి,మే 13 :** పెద్దపల్లి మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ పురెళ్ళ శైలజ తండ్రి ధర్మపురి పట్టణానికి చెందిన ఆకుల దేవయ్య ఇటీవల మృతి చెందగా బుధవారం దశదిన కర్మ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శైలజ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన వెంట పెద్దపల్లి చైర్మన్ తదితరులు నుగిల్లా మల్లయ్య,మాజీ కౌన్సిలర్ బుతగడ్డ సంపత్ తదితరులున్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు

**-రైస్ మిల్లులను పరిశీలించిన పోలీసు అధికారులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఎస్ఐలు, సంబంధిత ఎంపీడీఓలు, ఎంఆర్వోలు, ఏపీఎంలు, ప్యాక్స్ సీఈఓలు మరియు పోలీసు అధికారులు సంయుక్తంగా పలు వరి కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుండి ధాన్యం సేకరణ, వరి అన్లోడింగ్ ప్రక్రియ, రవాణా వాహనాల కదలిక, వరి నిల్వ విధానం, మిల్లులకు తరలింపు తదితర అంశాలపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. లారీలు, ట్రాక్టర్ల రాకపోకలు సజావుగా సాగుతున్నాయా లేదా, అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందా లేదా, తూకం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను అధికారులు పరిశీలించారు.

# రియాద్‌లో ఉచిత హృదయ వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** రియాద్ ఇండియన్ అసోసియేషన్ మెడికల్ వరల్డ్ క్లినిక్ సహకారంతో మే 8న రియాద్లోని అల్ తావూన్ ప్రాంతంలో ఉచిత హృదయ సంబంధ వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరం ప్రజల్లో ముందస్తు ఆరోగ్య అవగాహన పెంపొందించడం, అందరికీ అందుబాటులో ఉండే హృదయ వైద్య సలహాలను అందించడం లక్ష్యంగా సాగింది. వివిధ సామాజిక, సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన మహిళలు మరియు పిల్లలతో సహా 280 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు బిజు జోసెఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఇసక్కి మరియు డాక్టర్ సంతోష్ గుండె ఆరోగ్య పరిరక్షణ మరియు ప్రజారోగ్య అవగాహన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ పొన్మురుగన్ స్వాగత ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో పదాధికారులు, సలహా మండలి సభ్యులు, స్వచ్ఛంద సేవకులు మరియు మెడికల్ వరల్డ్ క్లినిక్ ప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. వారి నిరంతర మరియు నిస్వార్థ సేవా భావం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, మరెందరో సమాజ సేవలో పాల్గొనేలా ప్రేరేపించింది. వైద్యులు, నర్సులు, సమన్వయకర్తలు మరియు వాలంటీర్ల అంకితభావ సేవలు శిబిరానికి మానవత్వం మరియు ఆప్యాయతను తీసుకువచ్చి, లబ్ధిదారుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఈ వైద్య శిబిరం చివరికి కరుణ, ఐక్యత మరియు మానవ సేవకు ప్రతీకగా నిలిచి, వందలాది మందికి ఆశ, నమ్మకం మరియు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించింది.

# మత సామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** మత సామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల జిల్లాలో బక్రీద్ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు జిల్లా స్థాయి అధికారులు, మత పెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో మసీదుల వద్ద పారిశుధ్య నిర్వహణ, స్లాటర్ హౌసెస్ వద్ద పారిశుధ్య నిర్వహణ వేస్టేజ్ డిస్పాజ్ వెంటది వెంటనే తొలగించే విధంగా కవర్లు అందించడం వంటి విషయాల్లో తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పశువుల రవాణా, సర్టిఫికేషన్ విషయంలో వెటర్నరీ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ వెనువెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 5 చెక్పోస్టులు (వెల్గటూర్, ధర్మపురి, మెట్ పెల్లి, కొడిమ్యాల, రాయికల్ ) ఏర్పాటు చేశామని తెలిపారు. బక్రీద్ పండుగను మన జిల్లాలో మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకోవాలని దీనికి అందరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను మతసామరస్యంగా నిర్వహించుకోవాలని అందుకు అన్ని మతాలవారు సహకరించాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటిపై ఫోకస్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు మత పెద్దల నుండి బక్రీద్ పండుగ సందర్భంగా సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్, అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కిషోర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తాం

**-టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** మంథని నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో గత 20 రోజులుగా కొనసాగిన శ్రీపాదరావు కేపీఎల్ కమాన్ పూర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ఎందరో నైపుణ్యం గల క్రీడాకారులు ఉన్నారని వారిని వెలికి తీసేందుకే మంథని నియోజక వర్గంలో వివిధ క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఇండోర్ స్టేడియంలో షటిల్ వంటి వాటికి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. కమాన్ పూర్ లో మా తండ్రిగారైన దుద్దిల్ల శ్రీపాదరావు స్మారక పోటీలను ఇంత పెద్ద ఎత్తున టోర్నమెంట్ పెట్టి విజయవంతం చేసిన వారికి ముఖ్యపాత్ర వహించిన ఇనగంటి రామారావుకు మరియు ఆయన సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు అని అన్నారు. క్రీడా పోటీలు నిర్వహిస్తే తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. విన్నర్స్ రన్నర్ల జట్లకు శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మంచం నియోజకవర్గం లో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో యువతను ప్రోత్సహించి వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే వాటి వివరాలు తెలియజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మంథని నియోజకవర్గంలో శ్రీపాదరావు కు తండ్రికి తగ్గ తనయులు శ్రీధర్ బాబు మరియు శీను బాబు అని లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర రావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద అన్వర్, గాండ్ల మోహన్ ,పిల్లి శేఖర్, అంబిలి శ్రీనివాస్ పటేల్, పిల్లి రాజు,గడప కృష్ణమూర్తి,పంజా సాయి రాం గౌడ్, ఇక్బాల్, లల్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో మాజీ ఉపసర్పంచ్

### -ఏ పార్టీలో చేరేది త్వరలో నిర్ణయం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 13 :** ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు రెండు పర్యాయాలు ఎల్లారెడ్డిపేట వార్డ్ మెంబర్‌గా ముచ్చటగా మరో పర్యాయం వార్డ్ మెంబర్‌గా గెలిచి ఉపసర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన మాజీ ఉపసర్పంచ్ రజిత యాదవ్ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీని వీడి మాజీ సర్పంచ్ నేవూరి మమత వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేవలం కాంగ్రెస్



పార్టీలో కొనసాగుతున్న వారిని నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రచారానికి ఇంటింటా తిప్పుకున్నాడే తప్ప పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు ప్రజా సమస్యలపై అవగాహనలేని వారికి తన అనుమయులకు పార్టీ పదవులను కట్టబెట్టుతున్నాడు పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు తందానా అంటే తానేతందానా అంటున్నారని ఆమె విమర్శించారు త్వరలో ఏ పార్టీలో చేరేది ప్రకటిస్తామని ఆమె పేర్కొన్నారు.తాము బిఆర్ఎస్ లో ఉండగా కాంగ్రెస్ పార్టీలో చేరితే సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఆశలు కల్పించి ఎప్పుడు కూడా ఎలాంటి నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత కల్పించ లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుల పనితీరు సరిగా లేదని విమర్శించారు.ప్రభుత్వం ఏర్పాటు కాకముందే మాజీ ఎంపిటిసి అయిన తన భర్త ఒగ్గు బాలరాజు యాదవ్ ను నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పించి ఆశలు కల్పించి చివరకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించకుండా చేతులెత్తేశారని ఆమె విమర్శించారు. ప్రజా సమస్యలపై అవగాహన లేని వారికి కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తున్నారని అవగాహన ఉన్న వారిని పట్టించుకోవడంలేదని రజిత యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో కేకే మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యల పట్లతీవ్రవ్యతిరేకత వ్యక్తమౌతుంది,వీరందరిని పార్టీ పక్కన పెడితేనే కాంగ్రెస్ పార్టీ మనుగడ ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# దాతలు సహాయం అందించండి

### -8 నెలల పాపకు పునర్జన్మ ఇద్దాం
### -మనం చేసే సహాయం చిన్నారి జీవితానికి వెలుగు
### -సహకరిస్తున్న దాతలకు ధన్యవాదములు
### -వి.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా , సురభి శ్రీధర్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 13 :** బుడిబుడి అడుగులతో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న చిన్నారి వేదశ్రీని.ఓ మాయదారి రోగం ఇబ్బంది పెడుతుంది.పెద్దపల్లి జిల్లా రామగుండం అయోధ్య నగర్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ వీరిశెట్టి శేఖర్ - భవాని దంపతుల కుమార్తె 8 నెలల పాప వేదశ్రీకి మెదడుకు ఆక్సిజన్ అందక న్యూరో ప్రాబ్లమ్ తో బాధపడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. గత నెల 23న,చిన్నారి వేదశ్రీకి ఫిట్స్ రావడంతో కరీంనగర్ హాస్పిటల్ కి తీసుకొనివెళ్లగా మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ కొండాపూర్ లోని కిమ్స్ హాస్పిటల్ లో చిన్నారిని అడ్మిట్ చేసి వైద్య సేవ అందిస్తున్నారు. గత 30 రోజులుగా హాస్పిటల్ ఉంటూ వైద్య సేవలు పొందుతున్న చిన్నారికి వైద్య ఖర్చులకోసం 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని వైద్యులు తెలుపగా వైద్య ఖర్చులకోసం చిన్నారి కుటుంబ సభ్యులు దాతల సహకారం కోరుతున్నారు. దాతలు ఎవరైనా ఉంటే చిన్నరి వైద్య సహాయం కోసం సహాయం అందించాలని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ దాతలను కోరారు.సహాయం అందించే దాతలు 9963142880 నంబర్ కు గూగుల్ పే,ఫోన్ పే ద్వారా సహాయం



అందించాలని తెలిపారు. మనం చేసే ఈ సహాయం చిన్నారి జీవితానికి వెలుగు ఇచ్చిన వాళ్ళం అవుతామని సురభి శ్రీధర్ అన్నారు. దాతలు స్పందించాలని చిన్నారికి పునర్జన్మను ఇవ్వాలని దాతలు సురభి శ్రీధర్ కోరారు.

# అంబలి ఆకలిని తీరుస్తుంది

### -టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 13 :** అంబలి ఆకలిని తీరుస్తుంది అని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు.కమాన్‌పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అంబలి కేంద్రంలో పలువురికి ఆయన అంబలి అందజేశారు. ఈ సందర్భంగా శీను బాబు మాట్లాడుతూ తీవ్ర ఎండల వల్ల అలసిపోయిన ప్రజలకు అంబలి ఒక టానిక్ లా పనిచేస్తుందని దీంతో ప్రతినిత్యం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే చత్రపతి శివాజీ వారు వివిధ ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టడం హర్షనీయమని అన్నారు.ప్రజాసేవలో ముందుండే చత్రపతి శివాజీ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు.బుధవారం మాదాసు రాధమ్మ రాజయ్యల జ్ఞాపకార్థం మాదాసు మహేష్ అంబలి మీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తొట్ల తిరుపతి యాదవ్, సయ్యద్ అన్వర్ ,కిషన్ రెడ్డి, జంగేపల్లి పెద్ద శ్రీనివాస్, చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు మల్యాల శేఖర్, ఉపసర్పంచ్లు కొత్తపల్లి సతీష్,శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, మే 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖాపూర్ మాజీసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలసాని రవిగౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీపాద కప్ విజేత ఎంకే రైడర్స్

### -50వేల రూపాయలు అందజేసిన శీను బాబు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 13 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో జరిగిన శ్రీపాదరావు స్మారక కేపీఎల్ క్రికెట్ పోటీల్లో ఎం.కె రైడర్స్ విజేతగా నిలిచి 50 వేల రూపాయలతో పాటు ట్రోఫీని అందుకుంది.గత 15 రోజులుగా జరుగుతున్న కమాన్ పూర్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ లో జిపిఎల్ లెజెండ్స్ మరియు ఎంకే రైడర్స్ క్రికెట్ జట్లు పోటీపడ్డాయి. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు టాస్ వేయగా ఎంకే రైడర్స్ టాస్ గెలుపొంది బౌలింగ్ సాధించింది.దీంతో ముందుగా బ్యాటింగ్ చేసిన జిపిఎల్ లెజెండ్స్ ఆ పది ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. ఇందులో మట్ట రమేష్ 28 పరుగులు,అరుణ్ 11 పరుగులు చేశారు.అనంతరం బ్యాటింగ్ దిగిన ఎంకే రైడర్స్ 5 ఓవర్లలో ఒక



వికెట్ నష్టానికి 73 పరుగులు చేసింది. ఇందులో ముఫీద్ కేవలం 17 బంతుల్లో ఐదు భారీ భారీ సిక్సర్లు మరియు నాలుగు ఫోర్ లతో 51 పరుగులు చేశారు. ఇమ్రాన్ షేక్ 17 పరుగులు చేశారు. రాఖీ నాలుగు పరుగులు చేశారు. దీంతో 9 వికెట్లతో ఎంకే రైడర్స్ విజయం సాధించింది. ఐదు సిక్సర్లు కొట్టిన ముఫీద్ కు మాజీ ఎంపిటీసీ పిల్లి శేఖర్ 2500 అందజేశారు. విజేతలకు ట్రోఫీతో పాటు 50వేల నగదును మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను బాబు, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, శ్రీ ఆది వరహస్వామి చైర్మన్ ముస్త్యాల దామోదర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావుఎంకే రైడర్స్ ఫ్రాన్చైసి మెహరాజ్ ఖాన్, జిపిఎల్ రైడర్స్ బ్రాంచెస్ పీట్ల గోపాల్, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, పొన్నగంటి కుమార్, షీలారపు మల్లయ్య,అంబిరిశ్రీనివాస్ పటేల్, రెబల్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దోపిడీ చేస్తే ఉపేక్షించం

### -ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్
### -ధాన్యం కాంటా కాగానే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలి
### -నిర్లక్ష్యం వహిస్తే క్రిమినల్ కేసులు : కలెక్టర్ రాహుల్ శర్మ



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 13 :** తాలు, తరుగు పేరుతో రైతులను దోపిడీకి గురిచేస్తే ఎంతమాత్రం సహించేది లేదని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మిల్లర్లను హెచ్చరించారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ధాన్యం,మక్కల కొనుగోలుపై రెవెన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయ,మార్కెటింగ్ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వడంలో జాప్యం చేయడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంటా వేసిన తర్వాతి బాధ్యత మిల్లర్లదేనని,రైతులకు సంబంధంలేదని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిబంధనలు అమలు కాకపోవడంపై అధికారుల వైఫల్యాన్ని ఆయన ఎండగట్టారు.తాలు పేరుతో అబద్ధాలు చెబితే చర్యలు తప్పవన్నారు. రైతే ప్రాధాన్యం "అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే,వారిని మరింత వేధించడం పాపం" అని పేర్కొంటూ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఊరుకో బోమని మిల్లర్లకు వార్నింగ్ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రవాణాలో ఇబ్బందులు సృష్టిస్తే ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో నగదు జమ అయ్యేలా గ్రామీ లో నమోదు చేయాలని సూచించారు.మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్ఓ వసంతకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



వమజబమచురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 13 : పేద ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి రూరల్, అర్బన్, ఘనపూర్ మండలాలకు చెందిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. భూపాలపల్లి అర్బన్, రూరల్ కు చెందిన మొత్తం 46 చెక్కులను రూ.18,45,700 విలువతో ఘనపూర్ మండలానికి చెందిన 31 చెక్కులను రూ.9,74,300 విలువతో పంపిణీ చేశారు. అదేవిధంగా 23వ వార్డుకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం, వైద్య సేవలు మరియు పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తుందని తెలిపారు. సీఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీసీసీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్, బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చైర్మన్ గారు,,,,,,,చార్జి తీసుకోరు,,,,,,

**-తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్‌గా ఇంకా చార్జీ తీసుకొని సుధీర్ రావు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 13 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్‌గా సుధీర్‌రావు ఇంకా బాధ్యతలు స్వీకరించలేదు,కోర్టు ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సింగిల్ విండో పాలకవర్గాలు తిరిగి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎల్లారెడ్డిపేట అల్మాస్పూర్ సింగిల్ విండో చైర్మన్లుగా గుండాడి కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డి సహకార సంఘాల ఇంచార్జి అదికారి శంషోద్దీన్ నుండి ఈ నెల 6వ తేదీనా చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించారు.సింగిల్ విండో పాలక వర్గాల పదవీకాలం 2025 ఫిబ్రవరి 14తో ముగియగా ప్రభుత్వం మొదట ఆరు నెలల పాటు పదవీ కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది అనంతరం 2025 ఆగస్టు 14న మరోసారి ఆరు నెలల పొడిగింపు కల్పించింది అయితే మధ్యలోనే 2025 డిసెంబర్ 19 పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ఇంచార్జి అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు చైర్మన్లు కోర్టును ఆశ్రయించగా విచారణ అనంతరం కోర్టు పాలకవర్గాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది.దీంతో తిరిగి సింగిల్ విండో చైర్మన్‌లుగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్ సుదీర్‌రావుచార్జ్ తీసుకోక పోవడంతో పలువిమర్శలకు దారి తీస్తుంది,రేపో ఎల్లుండోచార్జీ తీసుకొనే వకాశాలున్నాయని ఇంచార్జీ అదికారి శంషోద్దీన్ బుధవారం ఎల్లారెడ్డిపేట చురకలు ప్రతినిధి తో మాట్లాడుతూ తెలిపారు.

# బక్రీద్ ఏర్పాట్లను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలి

**-ఆవులను సంతల్లోకి తీసుకెళ్లకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, ఫ్లెక్సీల ద్వారా ప్రచారం నిర్వహించండి**

**-సర్టిఫైడ్ జంతువులను మాత్రమే వారసంతల్లోకి అనుమతించేట్లు చూడాలి**

**-వెటర్నరీ డాక్టర్లను పశువుల సంతల్లో అందుబాటులో ఉంచండి**

**-జిల్లా కలెక్టర్ కు, పోలీసు కమిషనర్ కు.. ఎంఐఎం నేత గులాం అహ్మద్ విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మే 13 :** బక్రీద్ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంఐఎం పార్టీ వినతి మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గులాం అహ్మద్ హుస్సేన్ హాజరై మాట్లాడారు.ఆవులను వారసంతంలోకి తీసుకెళ్లకుండా జిల్లా అధికార యంత్రాంగం ఫ్లెక్సీల ద్వారా పట్టణాల్లో గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు పశువుల సంతల్లో ఖుర్బానీ కోసం పశువులు కొనుగోలు చేసే వారికి సర్టిఫికెట్లను అందజేసేలా వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచాలన్నారు. సమీక్ష సమావేశం అనేది కేవలం మాటలకే పరిమితం కాకుండా అమలులో ఆదర్శంగా చూపెడితే బాగుంటుంద న్నారు.గోరక్షకుల ముసుగులో దాష్టీకాన్ని ప్రదర్శించి, జులుం చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని కోరారు. కరీంనగర్ అంటేనే శాంతికి మారుపేరుగా నిలుస్తోందన్నారు .కరీంనగర్ లో శాంతి సామరస్యన్నీ కాపాడాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ముందస్తుగా చేపట్టాలని, అల్లరి మూకలపై నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. 3రోజులు నల్లా నీరు ఎక్కువ సమయం ఇవ్వాలని,బక్రీద్ సమయంలో 3రోజులు పశు వ్యర్థాలను తొలగించెందుకు అదనపు ట్రాక్టర్ లను మున్సిపల్ సిబ్బందిని అందుబాటులో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఈద్గాల వద్ద అదనపు టెంట్లను ఏర్పాటు చేసి కూలర్లతోపాటు త్రాగునీటి వసతిని కల్పించాలని చెప్పారు. హిందూ ముస్లింలకు ఐక్యతకు మారుపేరుగా ఉన్న కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి లో అగ్రగామిగా నిలబెట్టాలని అందుకు ఎంఐఎం పార్టీ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఎంఐఎం పార్టీ తరఫున తాను చేసిన సూచనలను జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిగణలోకి తీసుకొని తగిన విధంగా బక్రీద్ కు సంబంధించి చర్యలు చేపడతామని చెప్పినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకు శ్రీధర్ బాబు కు, పొన్నం ప్రభాకర్ కు, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి కి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్ కు, సిపి గౌష్ ఆలంకు, మున్సిపల్ కమిషనర్ కు, పోలీసు, రెవెన్యూ, వెటర్నరీ, విద్యుత్, రవాణా, మైనార్టీ, పంచాయితీ, మున్సిపల్ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల కార్పొరేటర్లు ముస్లిం స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఇస్లామీయ ధార్మిక పండితులు పాల్గొన్నారు.



## వమబొప్పాపూర్‌లో



# ప్లాస్టిక్ వాడకం నిషేధం

**-పాలక వర్గం తీర్మానం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 13 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పపూర్ గ్రామంలో సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి అధ్యక్షతన పాలకవర్గం సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని తీర్మానం చేశారు. గ్రామంలో జరిగే ఎలాంటి కార్యక్రమాలకు కుడా ప్లాస్టిక్ ప్లేట్లను, గ్లాసులను వాడకూడదని గ్రామంలో జరిగే శుభాకార్యలకు గ్రామ పంచాయతీ తరుపున స్టిల్ ప్లేట్లను,గ్లాసులను అందుబాటులో ఉంచుతాం అని సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి,కార్యదర్శి సంతోష్ వార్డు మెంబెర్స్ పాల్గొన్నారు.




# బక్రీద్ పండుగ సందర్భంగా డీజీపీ వి. సి

**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే,13 :** బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, గోవుల అక్రమ రవాణా నివారణ చర్యలపై రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ జిల్లా ఎస్పీలు, సిపిలు,ఉన్నతాధికారులతో దృశ్య సమాచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ.జానకి షర్మిల పాల్గొనీ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ,అక్రమ రవాణాపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.




# గజ సింగవరం స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదం

**-ఒక మహిళ మృతి..ఇద్దరికీ గాయాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం స్టేజీ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్ల లక్ష్మి (38) మృతి చెందారు. ప్రతిరోజు మాదిరిగానే పని కోసం సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లే క్రమంలో బస్సుకై స్టేజీ వద్ద నిలబడి బస్సును ఆపే క్రమంలో మహారాష్ట్రకు చెందిన స్కార్పియో వాహనం ఢీకొట్టడంతో లక్ష్మీతో పాటు బాలుడితో ఉన్న మరొక మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలు అయిన వారిని ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రికి

## మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 13 :** బుగ్గారం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి పార్టీ పక్షాన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం బుగ్గారం మండల కేంద్రంలో పర్యటించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను ఆయన పరామర్శించారు. బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నక్క జితేందర్ తల్లి నక్క మల్లవ్వ, రామగిరి లక్ష్మణ్, కప్పల పెద్ద గంగారం ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకుని కొప్పుల ఈశ్వర్ ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ కో అప్షన్ మెంబర్ రహమాన్,ప్రజాప్రతినిధులు మాసర్తి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితునికి మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాంనూర్ గ్రామానికి చెందిన సంకోజు నవీన్ కుమార్ ప్రమాదవశాత్తు మెట్లపైనుండి పడి తలకు గాయం కావడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగడంతో విషయం తెలిసిన రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## విద్యుత్ శాఖ సేవల్లో వేగం

### -నిదర్శనంగా బీరప్ప దేవాలయానికి నూతన విద్యుత్ కనెక్షన్



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, మే 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో విద్యుత్ శాఖ సేవలు అత్యంత వేగంగా అందుతున్నాయి. వినియోగదారుల అవసరాలను గుర్తించి, దరఖాస్తు చేసుకున్న అతి తక్కువ సమయంలోనే పనులు పూర్తి చేస్తూ విద్యుత్ అధికారులు ఆదర్శంగా నిలుస్తున్నారు.దీనికి నిదర్శనంగా, మండలంలోని బీరప్ప దేవాలయానికి సంబంధించిన నూతన విద్యుత్ కనెక్షన్ ప్రక్రియను అధికారులు రికార్డు సమయంలో పూర్తి చేశారు. అఘ్రుస్త్రవబి2.జూఅస్త్ర లోని రశీదు ప్రకారం, ఈ కనెక్షన్ కోసం ఏప్రిల్ 22, 2026న రూ. 3130/- చెల్లించడం జరిగింది. నిధులు జమ చేసిన వెంటనే స్పందించిన విద్యుత్ సిబ్బంది, యుద్ధప్రతిపాదికన పనులు చేపట్టి దేవాలయానికి అవసరమైన డిటిఆర్ మరియు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు.image.png లో కనిపిస్తున్నట్లుగా, పొలాల మధ్య ఉన్న దేవాలయ ప్రాంగణంలో నూతన విద్యుత్ స్తంభం మరియు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై స్థానిక భక్తులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్య అంశాలు:త్వరితగతిన సేవలు: దరఖాస్తు చేసుకున్న వెంటనే విద్యుత్ కనెక్షన్ మంజూరు.పారదర్శకత: నిబంధనల ప్రకారం రుసుము చెల్లించిన వెంటనే పనుల ప్రారంభం.

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ**

బీరప్ప దేవాలయం వద్ద విజయవంతంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు.విద్యుత్ శాఖలో అమలవుతున్న ఈ వేగవంతమైన సేవలు వినియోగదారులకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయని మండల ప్రజలు కొనియాడుతున్నారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు లక్కీడ్రా



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 13 :** బెల్లంపల్లి పట్టణంలో గల పద్మశాలి భవన్ లో బుధవారం సబ్ కలెక్టర్ మనోజ్ సమక్షంలో 108 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అధికారులు లక్కీ డ్రా నిర్వహించారు. లబ్ధిదారుల సమక్షంలో తీసిన ఈ లక్కీ డ్రా లో 496 మంది లబ్ధిదారులకు గాను 108 మంది లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేశారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ప్రతిపాదించడం, వికలాంగులకు జీవో 10 లో ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై నిరసన వ్యక్తం చేసి లక్కీ డ్రా ఎంపికను టిఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. ఇల్లు రాని లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పదవ వార్డుకు చెందిన దాసరి గంగేశ్వరి అనే మహిళ తాను 40 ఏళు ్లగా అద్దె ఇంట్లో ఉంటున్నానని, తాను కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని కాంగ్రెస్ ప్రభుత్వం తనకు ఇల్లు ఇవ్వకుండా అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. కొంతమంది లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదని సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ కృష్ణను నిలదీయడంతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో పోలీసులు నిరసనకారులను సముదాయించడం తో గొడవ సద్దుమణిగింది.

# అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా

### -శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** రాబోయే బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా సరిహద్దులు, ప్రధాన రహదారులు, చెకోపోస్టుల వద్ద పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. గోవులు, దూడలను నిబంధనలకు విరుద్ధంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశు వైద్యుల ధ్రువీకరణ పత్రాలు లేకుండా జంతువులను రవాణా చేస్తే వాహనాలను జప్తు చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ పశువుల రవాణాకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు సమీప పోలీస్ స్టేషన్కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా, నిందితులపై ప్రత్యక్ష దాడులకు పాల్పడకూడదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గోవధ నివారణ, అక్రమ పశువుల రవాణా అరికట్టేందుకు పోలీసు శాఖ, పశుసంవర్ధక శాఖ సంయుక్త బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.

# ధాన్యం సరఫరాకు వాహనదారులు సహకరించాలి

### -డిసిపి. బి. రామ్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 13 :** రైతులు పండించిన వరి, మొక్క జొన్న ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాలు మరియు గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందించాలని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి గోదావరిఖని లారీ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గంగానగర్‌లో ఉన్న లారీ అసోసియేషన్ కార్యాలయాన్ని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్‌రావుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా PACS మరియు వ్యవసాయ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని కోరారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం రవాణా సజావుగా జరిగేందుకు తగిన సంఖ్యలో లారీలు మరియు ఇతర వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతుల కష్టానికి తగిన ఫలితం అందేలా అధికారులు, రవాణాదారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ధాన్యం నిల్వలు ఆలస్యం కాకుండా వేగవంతమైన రవాణా సదుపాయం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.లారీ అసోసియేషన్ సభ్యులు కూడా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన వాహనాలను అందించి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు,లారీ యజమానులు మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# పేదకుటుంబాలకు స్వంతఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### -రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 13 :** నిరుపేద కుటుంబాల స్వంత ఇంటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు. ధర్మపురి నియోజక వర్గం ధర్మారం మండలం ఎర్రగుంట పల్లిలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు ఒడ్నాల రామక్కకు చెందిన నూతన గృహప్రవేశ కార్యక్రమం లో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. నూతన గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనంకల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబా నికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసి వారి సొంతింటి కలను నెరవేర్చను న్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం



ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-తూకం చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, సారంగాపూర్, మే 13 :** వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జిల్లాలోని సారంగాపూర్ మండల కేంద్రం, రేచ పెల్లి, లచ్చ నాయక్ తాండ మరియు నాగునూర్ గ్రామాల్లో పాక్స్, ఐకెపి, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్



బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ × కేంద్రాల కు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను పారదర్శకంగా నిర్వ హించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని,రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొను గోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ధాన్యాన్ని రక్షించాలన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాల న్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,డిఆర్డిఓ రఘువరన్, సారంగాపూర్ మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం

**-విద్య అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నా**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని, విద్య అభివృద్ధికి చిత్తశు ద్ధితో పని చేస్తున్నానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొ న్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపం లో జగిత్యాల నియోజకవర్గ స్థాయి విద్యా వారోత్సవాలలో సర్పంచులు కౌన్సిలర్లకు అవగాహన



సదస్సు కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని,తాను విద్య అభివృద్ధి కి చిత్తశుద్ధి తో పని చేస్తున్నానన్నారు. విద్య వైద్యానికి జగిత్యాల ఒక కేంద్రం గా మారబోతోందని,అందరి సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం, అమ్మ ఆదర్శ పాఠశాల స్కీమ్ లో ప్రభుత్వం కృషి చేస్తోందని,విద్యార్థులకు మంచి డైట్, కాస్మోటిక్, నాణ్యమైన భోజనం,దుస్తులు,అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వంకృషి చేస్తుంద న్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువే పేద మధ్యతరగతి పిల్లలకు అండగా ఉపాధ్యాయులు నిలవాలని మంచి ఫలితాల సాధనకోసం కృషి చేయాల న్నారు. విద్యతో వికాసం అని,విద్యతో సామాజిక ఆర్థిక అసమానతలు తొలగుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెరిగే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాల ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేటకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా వసతులు ఉన్నాయని పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఎంపీడీవో లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా పాలీసెట్

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 13 :** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పాలీసెట్ 2026 ప్రవేశ పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు పాలిసెట్ కోఆర్డినేటర్ అండ్ మెంటార్ డాక్టర్ ఎం. దేవేందర్ తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలో బెల్లంపల్లి, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ కోఆర్డినేటింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ మధ్య సజావుగా జరిగినట్లు వెల్లడించారు. బెల్లంపల్లి కోఆర్డినేటింగ్ కేంద్రం లో మొత్తం 1171 మంది విద్యార్థులకు గాను 1119 విద్యార్థులు హాజరు కాగా 52 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. 95. 56 శాతం హాజరు



నమోదైనట్లు తెలిపారు. మంచిర్యాల కోఆర్డినేటింగ్ కేంద్రంలో 2365 మంది విద్యార్థులకు గాను 2206 మంది విద్యార్థులు హాజరు కాగా 159 మంది గైర్హాజరయ్యారని, 93.23 శాతం హాజరు నమోదైనట్లు తెలిపారు. ఆసిఫాబాద్ కోఆర్డినేటింగ్ కేంద్రంలో 1064 మంది విద్యార్థులకు 1002 మంది హాజరు కాగా 62 మంది గైర్హాజరయ్యారని ,94.07 శాతం హాజరు నమోదైనట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణను ప్రత్యేక అబ్జర్వర్ ఎ. కాంతయ్య పర్యవేక్షించినట్లు తెలిపారు. అసిస్టెంట్ కోఆర్డినేటర్ బి .వెంకటేశ్వర్లు, రూట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ .నాగరాజు, వివిధ కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, సాంకేతిక విద్యాశాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు, మెడికల్ సదుపాయం, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ ఘటనలు నమోదు కాలేదని చెప్పారు.



# "ప్రాణాలు పోయిన తర్వాత స్పందిస్తారా"

**-చురకలు వార్తకు స్పందన**

**-విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పరిశీలించిన ఏ ఈ పంచాయితీ పాలకవర్గం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 13 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ముష్కం విజయ్ గౌడ్ కుటుంబం గత 15 సంవత్సరాలుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నీడలో ప్రాణభయంతో జీవిస్తుంది అనే వార్తను ప్రాణం పోయిన తర్వాత స్పందిస్తారా అనే శీర్షికతో తేదీ 13 -05- 2026 బుధవారం రోజున చురకలు సాయంకాలం దినపత్రికలో వార్త కథనం ప్రచురితమైంది,ఈ వార్త కథనాన్ని స్పందించిన ఎన్ పిడి సి ఎల్ ఏ డి ఈ ఆదేశాల మేరకు ఎన్పి డి సి ఎల్ ఎల్లారెడ్డిపేట ఎఈ బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ కొండాపురం శ్రీనివాస్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాలకవర్గం సభ్యులు బుధవారం ముష్కం విజయ్ గౌడ్ ఇంటి పక్కన



ఉన్న ట్రాన్స్ఫార్మర్ను పరిశీలించారు. ఆ ఇంటికి నిత్యం ప్రమాదకరంగా ఉన్న ఆ ట్రాన్స్ఫార్మర్ను ఇక్కడి నుండి మరో చోటికి షిఫ్ట్ చేయాలని ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కూడా పరిశీలించారు.


చురకలు
ప్రాణాలు పోయిన తర్వాత స్పందిస్తారా

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం సరికాదు



**-కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి**

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 13 :** ధాన్యం కొనుగోళ్లలో జాప్యం సరికాదని, కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండలం దొంతాపూర్, మగ్గిడి గ్రామాల్లో మక్క, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్తో ఫోన్లో మాట్లాడి, ధాన్యం కొనుగోలులో ఆలస్యంపై తీవ్రంగా ఆరాతీసారు. ఇక్కడ రైతుల ఆవేదన చూస్తుంటే,ఈసారి వరితో పాటు మొక్క జొన్న పంటలు విరివిగా పండించారని, ప్రభుత్వం ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు, గోదాములు ఏర్పాటు చేసి సకాలంలో కొనుగోలు చేయాల్సిన బాధ్యత తీర్చలేదని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ధాన్యం, మక్కల మొత్తం అంచనా వేయకపోవడం, ముందస్తు చర్యల్లో విఫలమవడం వల్ల రైతులు 15 రోజులుగా బస్తాలు పోసి ఎదురు చూస్తున్నారని, ఒక్క లారీ కూడా సరిగా రాలేదని, క్వింటాల్కు 2.5-5 కేజీలు మాత్రమే సంచికి చేసి కొనుగోలు చేయడం జరుగుతోందని తెలిపారు. కలెక్టర్ ఏర్పాట్లు చేస్తామని చెప్పినా, వేలాది బస్తాలు కేంద్రాల వద్ద ఎందుకు పేరుకపోతున్నాయని,మక్క కేంద్రాల వద్ద వందల బస్తాలు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులను శత్రువులాగా భావిస్తోందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి, తడిసిన ధాన్యాలను కూడా కొనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు చేసిన చరిత్ర గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకగత పద్ధతు లు కూడా నడవడం లేదని, రైతులను గాలికి వదిలేసి నష్టాలకు గురిచేస్తోందని ఆరోపించారు. జగిత్యాల జిల్లా మంత్రి అడ్లూరి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి బద్నాం చేసినప్పుడు కల్లాల చుట్టూ తిరిగారని,ఇప్పుడు రైతుల బాధలు వినడం,కేంద్రాలకు వచ్చి చర్యలు తీసు కోవడం లేదని ప్రశ్నించారు. రైతులు ప్రభుత్వంపై నమ్మకంతో ధాన్యం తెచ్చారని,వర్షాలు కురిస్తే ఏమవు తుందని, ధర్మపురి నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో పరిస్థితి ఇలానే ఉందని, ప్రభుత్వం ఏం చేయాలను కుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.